## ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం ప్రారంభం



నేరడిగొండ : రాజురాలో విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న ఎంఈవో భూమారెడ్డి

నేరడిగొండ, అక్టోబర్ 26 : విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి అల్పాహారం ఎంతో దోహదం చేస్తున్నదని ఎంఈవో అన్‌రెడ్డి భూమారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాజురా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రాం అనిల్, ఎస్ఎంసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ : సుంకిడిలో అల్పాహారం వడ్డిస్తున్న ఎంఈవో ఉదయ్‌రావ్

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 26 : సిరికొండ మండలం సుంకిడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఇచ్చోడ మండలం అడిగామ(కే) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అల్పాహారం పథకాన్ని ఇచ్చోడ, సిరికొండ ఇన్‌చార్జి ఎంఈవో ఉదయ్‌రావ్ ప్రారంభించారు. విద్యార్థులకు ఉప్మా వడ్డించారు. కార్యక్రమంలో సుంకిడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గంగామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సొనాల,అక్టోబర్ 26 : మండలంలోని పార్డి(కే) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అల్పాహారం పథకాన్ని ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రాధ, సీఆర్టీ దత్తురాం ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,422 బడుల్లోని 1,31,580 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు.

## పొలాల చుట్టూ కరెంట్ తీగలు పెట్టరాదు

నేరడిగొండ, అక్టోబర్ 26 : అడవులను అనుకొని ఉన్న పంట పొలాల్లో చుట్టూ కరెంట్ తీగలు పెట్టరాదని నేరడిగొండ ఎఫ్ఆర్వో గణేశ్ గ్రామస్తులకు సూచించారు. గురువారం మండలంలోని లింగట్ల, రాజురా, కిష్టాపూర్ గ్రామాల్లో అటవీ జంతువుల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో మాట్లాడుతూ అడవులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో జంతువులను కాపాడడం కూడ అంతే ముఖ్యమని పేర్కొన్నారు. పొలాల చుట్టూ కరెంట్ తీగలు చుట్టడం ద్వారా జంతువులు, మనుషులకు ప్రమాదమైనదని తెలిపారు. గ్రామస్తులు అటవీ జంతువులను కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సవిత, ఎఫ్ఎస్‌వో ధన్‌సింగ్, మోహాపత్, ఎఫ్‌బీవోలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



బతుకమ్మతో ఆర్యవైశ్య సంఘం మహిళలు

బోథ్, అక్టోబర్ 26: బోథ్‌లోని గాంధీచౌక్‌లో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పూజలు చేశారు. డీజే సౌండ్ సిస్టం నడుమ మహిళలు కోలాటం ప్రదర్శించారు. అనంతరం స్థానిక స్వప్న జిన్నింగ్ ఫ్యాక్టరీలో బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## గోశాలకు విరాళం

ఇచ్చోడ, అక్టోబర్ 26 : మండల కేంద్రం సమీపంలోని శ్రీరామ గోశాలకు వసుధ ఫౌండేషన్ సభ్యులు రూ.లక్షా విరాళం గోశాల వ్యస్థాపకుడు రాజేశ్‌కు అందజేశారు. దీంతో వ్యవస్థాపకుడు రాజేశ్ వసుధ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెంకటరమణ రాజు, సభ్యులు పాల్గొన్నారు.



బోథ్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, కన్వీనర్



బజార్‌హత్నూర్ : కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌ను ఆదరించాలి

- జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బోథ్, అక్టోబర్ 26: అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి పేర్కొన్నారు. గురువారం బోథ్‌లో, జీడిపల్లె గ్రామాల్లో వేర్వేరుగా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను అమలు చేసి చూపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రూ 400లకే సిలిండర్, మహిళలకు బీమా, సన్నబియ్యం, పింఛన్ల పెంపు, రైతుబంధు పెంపు వంటి పథకాలను మ్యానిఫెస్టోలో చేర్చారని వివరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, ఆత్మ చైర్మన్ ఎం సుభాష్, ప్రవీణ్, ఎలుక రాజు, సోలంకి సత్యనారాయణ, సురేందర్‌యాదవ్, మండాడి శేఖన్న, చంద్రమోహన్, మహిపాల్, జుగదిరావ్, విజయ్, భీముడు పాల్గొన్నారు.



బోథ్ : జీడిపల్లెలో మాట్లాడుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

### రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

ఇచ్చోడ, అక్టోబర్ 26 : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రజలకు భరోసాగా నిలుస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాల్యాల్, యాపల్‌గూడ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండురంగ్, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ కన్వీనర్ మేరాజ్ అహ్మద్, సర్పంచ్ రాజు, బీఆర్ఎస్ నాయకులు సాబీర్, మాతిన్, సర్పంచ్ సుభాష్ పాటిల్, మాజీ జడ్పీటీసీ కృష్ణకుమార్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, గోనె లక్ష్మి, పాండురంగ్, గంగాధర్, గణేశ్, అస్లాం, నాయకులు పాల్గొన్నారు.

### సొనాల మండలంలో..

సొనాల, అక్టోబర్ 26 : సొనాల మండలంలోని టీవీటీ, పార్డి(బీ), బజార్‌కేశవ్‌గూడ గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, కదం ప్రశాంత్, అల్లకొండ ప్రశాంత్, సర్పంచ్, ఎంపీటీసీలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### అభివృద్ధికే ఓటు వేయాలి

నేరడిగొండ, అక్టోబర్ 26 : తొమ్మిదేండ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని లింగట్ల, గోండుగూడ, ఆరెపల్లి గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ విశాల్ కుమార్, నాయకులు గాదె శంకర్, చంద్రశేఖర్ యాదవ్, లచ్చన్న, సురేందర్, నారాయణ, రాజేశ్వర్, ఆత్రం భీంరావ్, హనుమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, అక్టోబర్ 26 : మండలంలోని చింతకర్ర, అందుగూడ, కొత్తగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉండాలని కోరుతూ రచ్చబండ కార్యక్రమంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు రమణ, చైతన్య, మహేందర్, శేఖర్, భోజన్న, మధుకర్, రమేశ్, మల్లేశ్, సాయన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పటేళ్లు పాల్గొన్నారు.



సొనాల: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇచ్చోడ: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నేరడిగొండ: లింగట్లలో...